అడల్ట్స్ ఓన్లీ కథ

# ఆత్మగౌరవం

వాణిశ్రీ

మాధవ్ రేపు అమెరికా వెళ్ళిపోతున్నాడు. అతను వచ్చిన పని పూర్తయినందుకు సంతోషంగా వున్నాడు.

''నెల రోజులు ఇండియాలో వుంటాను. మ్యాచ్ చూడ్డం, ఎంగేజ్‌మెంట్, మ్యారేజి అయిపోవాలి. లేకపోతే మళ్ళీ సంవత్సరం తర్వాతే నేను వచ్చేది'' అని ముందుగానే ఫోన్ చేసి చెప్పాడు తండ్రికి.

అనుకున్నట్లుగానే సంబంధం కుదిరి మమతతో పెళ్ళయింది. పదిహేను రోజుల తర్వాత మాధవ్ ప్రయాణమయ్యాడు.

మాధవ్ వచ్చీ రాగానే గది బోల్ట్ వేసి మమతను అల్లుకున్నాడు.

''రేపే గదోయ్ నా ప్రయాణం. ఈ రోజు నిన్ను నిద్రపోనీయను'' చిలిపిగా అన్నాడు.

మమత సంతోషంగా లేదు. ఆమె ముఖంలో దిగులు కనిపిస్తోంది. తన ఎడబాటు భార్యకు కష్టం కలిగించడం సహజమేకదా అనుకున్నాడు మాధవ్.

''మమతా! ఏంటలా వున్నావ్ ? వంట్లో బాగాలేదా?'' అనునయంగా అన్నాడు.

''ఔనండీ! ఉదయం నుంచి అనీజీగా వుంది. చాలా బాధగా వుంది. ఫీవర్ వచ్చినట్టుగా గూడా వుంది'' అన్నది మమత.

మాధవ్ ఆమె నుదుటిమీద అరచెయ్యివేసి చూసి ''ఫీవర్ ఏమీలేదు'' అన్నాడు.

ఆమె మాధవ్ కౌగిలి నుంచి తప్పించుకుని దూరంగా నిల్చుంది.

''ప్లీజ్ నన్ను ఇబ్బంది పెట్టకండి. నాకు ఏదో అనుమానంగా వుంది'' అని తన బాధ ఏమిటో చెప్పింది.


మాధవ్ ముఖాబావంగా వుండిపోయాడు.

''సరే రెస్ట్ తీసుకో. రేపు హాస్పటల్‌కి వెళ్ళొచ్చు'' అన్నాడు.

మమత లైటు ఆర్పి పడుకుంది. ఆమెకు నిద్ర పట్టలేదు. పిచ్చి పిచ్చి ఆలోచనలు మనసులో మెదులుతున్నాయి.

★ ★ ★

మర్నాడు మాధవ్ ప్రయాణం కావడంతో ఇల్లంతా హడావుడిగా వుంది. అల్లుడికి సెండాఫ్ ఇవ్వడానికి మమత తల్లిదండ్రులు గూడా వచ్చారు. అతను అమెరికా తీసుకెళ్లడానికి పచ్చళ్ళు, పొడులు ప్యాకింగ్ చేస్తోంది మమత అత్త పార్వతమ్మ. ఆడబిడ్డ రాగిణి ఒకటే హడావుడి చేస్తోంది. వచ్చే పోయేవాళ్ళతో ఇల్లంతా సందడిగా వుండడంతో మమతని హాస్పటల్‌కి తీసుకెళ్ళలేకపోయాడు మాధవ్.



''సారీ మమతా! నిన్ను హాస్పటల్‌కి తీసుకెళ్ళలేకపోయాను. రేపు అశ్రద్ధ చేయకుండా వెళ్ళు. రాగిణిని తోడు తీసుకెళ్ళు. ఏం?'' ఎయిర్‌పోర్టులో మమతను పక్కకు తీసుకెళ్ళి చెప్పాడు మాధవ్.

మమత తల వూపింది.

కొత్త పెళ్ళికూతురు సంతోషంగా లేకపోవడం, దిగులుగా కనిపించడం చూసి అదంతా మాధవ్ వెళ్ళిపోతున్నందుకే అనుకున్నారు అంతా. మాధవ్‌కి సెండాఫ్ చెప్పి ఇంటికి చేరుకునేటప్పటికి తెల్లవారుజామైంది.

మమత స్నానం చేసి టిఫిన్ చేసి పదింటికల్లా రెడీ అయింది. రాగిణి ఇంకా నిద్రపోతూనే వుంది. ఆమె ఆ ఇంటికి మహారాణి. ఆమెకు నలభై ఏళ్ళుంటాయి. భర్త ఎందుకో విడాకిలిచ్చాడు. అప్పటి నుంచి ఆమె పుట్టింటిలోనే వుంటోంది. ఇంటి పెత్తనమంతా ఆమెదే. ఇంటి యజమాని గోపాలరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ఇంకా సర్వీసులోనే వున్నాడు. ఇంట్లో పని చెయ్యడానికి, వంట చెయ్యడానికి మనుషులున్నారు. రాగిణి వాళ్ళని అజమాయిషీ చేస్తుంది.

మమతకు అమెరికా వెళ్ళడానికి వీసా దొరికే వరకు అత్తగారింట్లోనే వుండమని తల్లి చెప్పి వెళ్ళింది. కానీ అది ఆమెకు ఇష్టం లేదు. ఇక్కడ ఆమెకు ఏం తోస్తుంది? పైగా రాగిణి ఎవరో ఒకర్ని అరుస్తూ, కేకలు పెడుతూ వుంటుంది.

''మీ ఆడ బిడ్డ నీకన్నా పెద్దది. పిన్నీ అని పిలువు'' అని చెప్పింది తల్లి.

రాగిణి నిద్రలేచి స్నానం చేసేసరికి పదకొండు దాటింది.

''పిన్నీ! హాస్పటల్‌కి వెళ్ళాలి. వస్తారా?'' అని అడిగింది మమత.

''ఏమ్మా! ఏవైంది?'' అని అడిగింది రాగిణి.

''నిన్నటి నుంచి అనీజీగా వుంది పిన్నీ.''

కోడలు చెప్పింది విని పార్వతమ్మ ''అత్తయ్య దగ్గరికి తీసుకెళ్ళవే'' అన్నది.

రాగిణి తలవూపింది.

కారు ఇండోర్ హాస్పటల్ పోర్టికోలో ఆగింది.

''ఈ హాస్పటల్ మా మేనత్త జయలక్ష్మిదే'' కారు దిగగానే చెప్పింది రాగిణి.

''అలాగా! ఇండోర్ హాస్పటల్ పేరు చూసి నార్త్ ఇండియా వాళ్ళది అనుకున్నా'' అన్నది మమత.

''మా అత్త లవ్ మేరేజీ చేసుకుంది. ఆయనా డాక్టరే. ఆయన్ది ఇండోర్. అందుకే ఆ పేరు పెట్టుకున్నారు'' చెప్పింది రాగిణి.

డాక్టర్ జయలక్ష్మి మమతకి కొన్ని టెస్టులు చేయించి ఇంజక్షన్ చేసింది. కనీసం నెలరోజుల పాటు రెగ్యులర్‌గా ఇంజక్షన్స్ చేయించుకోవాలనీ, మందులు వాడాలనీ చెప్పింది.

రాగిణిని పక్కకి పిలిచి మాట్లాడింది.

హాస్పటల్‌కి వెళ్ళి వస్తుండగా కారులో ముభావంగా కూర్చుంది రాగిణి. ఒక్క మాట గూడా మాట్లాడలేదు. మమతకి ఏం అర్థం కాలేదు. ఆమె ఎందుకిలా బిగుసుకుపోయింది?

ఇంట్లోకి వెళ్ళగానే మమతను నిలదీసింది రాగిణి.

''పెళ్ళికాక ముందు నీకు ఎందరితో సంబంధాలున్నాయి చెప్పు?'' తీవ్రంగా అన్నది రాగిణి.

మమత షాక్ తిన్నట్లయిపోయింది. రాగిణి వైపు బిత్తర చూపులు చూసింది. నోటి వెంట మాటలు రాలేదు. గొంతు ఎండిపోయింది. చలి జ్వరం వచ్చినట్లు వణుకు పుట్టింది. ఏడుపు, కోపం ఒక్కసారిగా ముంచుకొచ్చాయి.

''పిన్నీ!''

''ఔను. నీకు వెనీరియల్ డిసీజ్ వుంది'' కోపంతో అన్నది రాగిణి.

పార్వతి ఆందోళనతో వాళ్ళిద్దర్నీ చూస్తూ ''రాగిణీ! ఏం జరిగిందే?'' అన్నది.

''అమ్మా! దీనికి సుఖ వ్యాధి వున్నదే''

పార్వతమ్మ బిత్తరపోయింది.

''ఆఁ..'' అన్నది అయోమయంగా చూస్తూ.

''ఔనమ్మా! ఇది ఢిల్లీలో బి.టెక్ చదివిందంటే గొప్పగా అనుకున్నా. అక్కడ ఇది ఎన్ని చెడు తిరుగుళ్ళు తిరిగిందో? లేకపోతే ఆ జబ్బు ఎందుకొస్తుంది?'' మమతవైపు అసహ్యంతో చూస్తూ అన్నది రాగిణి.

పార్వతమ్మ హాల్లోని సోఫాలో కుప్పకూలిపోయింది.

''ఓరి దేవుడా! మాకు ఇటువంటి సంబంధం కుదిర్చావా?'' అన్నది.



''ఆంటీ! నాకేం తెలియదు. నేను అటువంటి దాన్ని కాదు'' ఏడుపు ఆపుకుంటూ అన్నది మమత.

''బుకాయించకే. లేకపోతే అటువంటి జబ్బు ఎందుకొస్తుంది?'' అని నిలదీసింది రాగిణి.

మమత ఏడుస్తూ తన గదిలోకి వెళ్ళి మంచం మీద వాలిపోయింది. మెదడుని ఎవరో సూదులతో గుచ్చుతున్నట్లు విలవిలలాడింది. తను అనుమానించిదంతా జరిగింది.

మాధవ్‌పైకి కనిపించినట్లుగా బుద్ధిమంతుడు కాదు.

మమత సెల్ తీసి మాధవ్‌కి కాల్ చేసింది. అతని సెల్ నుంచి రెస్పాన్స్ రావడం లేదు. ఇంకా ప్లేన్‌లోనే వున్నాడేమో? అనుకుంది.

★ ★ ★

మమతకంటే ముందే రాగిణి తమ్ముడికి ఫోన్ చేసింది.

''ఒరేయ్! మమత మంచిది కాదురా'' అన్నది మాధవ్ 'హలో' అనగానే.

''ఏంటక్కా! నువ్వనేది?'' అడిగాడు మాధవ్.

''ఔన్రా! దాన్ని అత్తయ్య వాళ్ళ హాస్పటల్‌కి తీసుకెళ్ళాను. అత్తయ్యే టెస్ట్‌లు చేయించింది. దానికి వెనీరియల్ డిసీజ్ వుందని చెప్పి ట్రీట్‌మెంట్ మొదలు పెట్టింది'' చెప్పింది రాగిణి.

''అలాగా!'' అన్నాడు.

''ఎన్నో సంబంధాలు చూసి ఈ దిక్కుమాలిన సంబంధం చేసుకున్నాం''

''ఇప్పుడేం చెయ్యమంటావ్? ట్రీట్‌మెంట్ కంటిన్యూ చేయించు. చేసేదేముంది?'' అన్నాడు మాధవ్.

## గ్లామరస్ తమన్నా

**తొలిచిత్రం 'శ్రీ' పరాజయం తర్వాత 'హ్యాపీడేస్' బంపర్ హిట్ అయ్యాక వెలుగులోకి వచ్చిన తమన్నా ఇప్పుడు పదిహేను లక్షల వరకూ డిమాండ్ చేస్తోందిట. 'నిన్న నేడు రేపు', 'పెళ్లివారిల్లు' సినిమాల్లో ప్రస్తుతం నటిస్తున్న తమన్నాకి గ్లామరస్ స్టార్‌గానే గుర్తింపు తెచ్చుకోవాలని వుందిట. అయితే ఇక తెరపై అందాల్ని ఆరబెట్టడానికి తను రెడీయే అన్నట్టుగా చెప్పకనే చెబుతోందీ ఇరవైయ్యేళ్ల అందాల గుమ్మ.**

‘‘అదేంటిరా అంత తేలిగ్గా అంటున్నావ్?’’

‘‘మరేం చేస్తాం?’’

‘‘ఏం చేస్తామా? నీతి లేని దానితో, చెడుతిరుగుళ్ళు తిరిగి జబ్బు తెచ్చుకున్న దానితో కాపురం ఎలా చేస్తావు?’’ తీవ్రంగా అన్నది రాగిణి.

మాధవ్ మాట్లాడలేదు.

‘‘అర్జెంట్ పని మీద వున్నాను. తర్వాత నేనే కాల్ చేస్తాను’’ అని ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు.

తర్వాత మమత నుంచి కాల్ వచ్చింది. ఆమె చెప్పినదంతా విన్నాడు. ‘‘ఇప్పుడే అక్క ఫోన్ చేసి చెప్పింది’’

‘‘నాకేం అర్థం కావడం లేదండీ. మీరు నమ్మినా నమ్మకపోయినా నాకెవరితోనూ సంబంధాలు లేవు’’ హీన స్వరంతో చెప్పింది మమత.

‘‘ఐ బిలీవ్ యూ మమతా! తప్పంతా నాదే. నా ఫ్రెండ్స్ బలవంతం చేస్తే ఎక్స్‌పీరియన్స్ వస్తుందని ఇండియా వచ్చినప్పుడు కాల్‌గరల్స్‌తో తిరిగాను’’. నిజాయితీగా తప్పు ఒప్పుకున్నాడు మాధవ్.

‘‘మీ అక్క నేను తప్పు చేసినట్లు, తిరుగుబోతు దానివని మండిపడుతోంది. నన్ను ఇల్‌ట్రీట్ చేస్తోంది మాధవ్. ఆమెకు నిజం చెప్పండి.’’

‘‘అదంతా ఎందుకు అక్కకు చెప్పడం. నీకు ట్రీట్‌మెంట్ కంటిన్యూ చేయించమని చెప్పాను. నో ప్రాబ్లమ్’’

‘‘నాకు ట్రీట్‌మెంట్ కాదు ముఖ్యం. వాళ్ళకి నిజం తెలియడం ముఖ్యం. తప్పు నాది కాదని తెలియాలి. లేకపోతే నాకు విలువ ఇవ్వరు’’

‘‘మమతా! ప్లీజ్ డోంట్ బీ ఎక్సయిటెడ్. వాళ్ళదేముంది? అక్కడ ఎన్నాళ్ళుంటావు? వీసా రాగానే వచ్చేస్తావు. ఇక అక్కతో అమ్మతో నీకు పనేముంది? నేనున్నాను గదా!’’

‘‘అదేంటండీ అలా అంటారు? వీళ్ళ దృష్టిలో నేను ఎప్పటికీ చెడ్డదానిలా మిగిలిపోవాలా?’’

‘‘మరి? నేను తిరుగుబోతునని వాళ్ళతో ఒప్పుకోవాలా? వాట్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్’’

‘‘నిజం ఒప్పుకోండి. భయం ఎందుకు?’’

‘‘నో...’’

మాధవ్ సెల్ స్విచ్ఛాఫ్ చేశాడు. మమత ఎన్నిసార్లు కాల్ చేసినా కట్ చేశాడు.

రాగిణి సూటిపోటు మాటలు భరించలేక మమత పుట్టింటికి వెళ్ళిపోయింది.

★ ★ ★

మమత హాస్పటల్‌కి వెళ్ళిరావడం, మందులు మింగడం చూసి కమలమ్మ కూతుర్ని అడిగింది.

‘‘ఏమైందే నీకు? ఎందుకు అన్నన్ని టాబ్లెట్లు మింగుతున్నావు?’’

మమత జరిగిందంతా చెప్పింది. కమలమ్మ బాధపడింది. అంతకంటే ఏం చేస్తుంది? కూతురు భవిష్యత్తు గురించి దిగులు పడింది. ఇప్పుడేం జరుగుతుంది? అత్తగారింట్లో తన కూతురికి ఏం గౌరవం వుంటుంది? అల్లుడు జరిగినదంతా తన వాళ్ళకు చెప్పడమే సమంజసంగా వుంటుంది. కానీ అల్లుడు అందుకు సిద్ధంగా లేడు. అటువంటప్పుడు సమస్యకు పరిష్కారం ఏమిటి?

కమలమ్మ విషయం భర్త ప్రభాకరరావు చెవిన వేసింది. అతని ముఖం జేవురించింది. తప్పు ఇతరుల మీదకు నెట్టేసేవాడు ఏం మనిషి? అనుకున్నాడు.

మాధవ్ అప్పుడప్పుడు ఫోన్ చేసి ఆరోగ్యం ఎలా వుంది? ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నావా? అని అడుగుతున్నాడు. మమత పొడి పొడి సమాధానాలు చెప్తోంది.

కొన్ని రోజులు పోయిన తర్వాత మాధవ్ మామగారికి ఫోన్ చేశాడు. తను ఇండియా వస్తున్నాననీ, మమతకి వీసా తీసుకుని రెడీగా వుండమని. ఆ విషయం మమతతో మాట్లాడమన్నాడు ప్రభాకరరావు.

‘‘మీరు ముందు మీ ఇంట్లో జరిగింది చెప్పండి’’ అన్నది మమత.

మాధవ్‌కి కోపం వచ్చింది.

‘‘నిన్ను నా వెంట అమెరికా తీసుకెళ్తున్నా కదా! మా వాళ్ళతో నీకేంటి ప్రాబ్లమ్స్? వాళ్ళు నీతో పాటు వుండరు కదా! అర్థం లేని కండిషన్లు పెడుతున్నావేమిటి?’’ అన్నాడు.

‘‘నాతో పాటు వుండకపోయినా వాళ్ళ మనసుల్లో నేను చెడిపోయిన మనిషిననే భావం శాశ్వతంగా వుంటుంది కదా! ఇప్పుడు నాతో వుండకపోయినా ముందు ముందు రాకపోకలు వుండవా? నాదే తప్పని అపోహలో వున్నారు. అది తొలగించవలసింది మీరే కదా!’’ అన్నది మమత.

‘‘నేను నా తప్పు అమ్మతోను, అక్కతోను చెప్పుకోలేను. సారీ!’’ అని ఫోన్ కట్ చేశాడు మాధవ్.

## నో బికినీ ప్లీజ్

**ఆమధ్య వచ్చిన ‘ధూమ్-2’ సినిమాలో బికినీలో తన అందాల్ని తెరపై ఆరేసి ప్రేక్షకులకు కనువిందు చేసిన బిపాషా బసు ఇకపై తను అలాంటి గెటప్పుల్లో కనిపించనంటోంది. బికినీలో నటించడం అంటే అంత ఆషామాషీ కాదు. సరిగ్గా సూటయ్యే బికినీ దొరకాలి, అసభ్యంగా కనిపించని పద్ధతిలో షూట్ చేయాలి. ఇప్పటి వరకూ అలా తెరపై కనిపించింది చాలనుకుంటున్నాను. ఇకపై ఎప్పుడైనా బికినీ అంటూ ధరిస్తే అది నా నిజీ జీవితంలో హాలిడేస్‌ని ఎంజాయ్ చేసేప్పుడు మాత్రమే- అంటోంది బిపాషా.**



రెండు నెలలు దాటింది. మాధవ్ ఫోన్ చెయ్యడం మానేశాడు. మమత గూడా వూరుకుంది.

మమత క్లోజ్ ఫ్రెండ్ అమృత ఒక రోజు వచ్చింది.

''ఎప్పుడే నీ అమెరికా ప్రయాణం?'' అని అడిగింది.

''తెలియదు'' అన్నది మమత.

''అదేమిటి? నీ హస్బెండ్ రమ్మనడం లేదా?'' ఆశ్చర్యపోతూ అడిగింది అమృత.

''రమ్మంటున్నాడు. నీ దగ్గర దాపరికం ఎందుకు?'' అంటూ తను ఎటువంటి పరిస్థితుల్లో వున్నదో చెప్పింది మమత.

అమృత ముఖం జేవురించింది కోపంతో.

''అతను జరిగినదంతా వాళ్ళ అమ్మ అక్కలతో చెప్పడమే కాదు నిన్ను అవమానించిన అతని అక్క మీ ఇంటికొచ్చి సారీ చెప్పేవరకు నువ్వు దిగిరాకు. ఆత్మ గౌరవం పోగొట్టుకుని బతకాల్సిన అవసరం ఏమిటి?

## లక్కీ కాజల్

**టాలీవుడ్‌లో కాజల్ అగర్వాల్ పట్ల రోజురోజుకీ క్రేజ్ పెరుగుతోంది. ప్రముఖ సంస్థల చిత్రాల్లో ఆఫర్లు ఆమెని వరిస్తున్నాయి. అంతే కాదు, రామ్‌చరణ్ తేజ రెండో సినిమాలో నాయికగా చాన్సు ఆమెకే దక్కే అవకాశాలు ఎక్కువగా వున్నట్టు ఇందుకు గాను ఆమెకి పాతిక లక్షలు ముట్టవచ్చుని తెలుగు సినీ వర్గాల కథనం. ఇప్పటి దాకా ఐదారు లక్షల రేంజ్‌లోనే వుంటూ వస్తున్న కాజల్‌కి రెమ్యునరేషన్‌లో ఒకేసారి ఇంత భారీ పెరుగుదల అంటే లక్ కాక మరేమిటి?**

కొన్ని అడ్రసులు ఇస్తాను. నీ రెస్యూమ్ పంపు. ఏదో ఒక కంపెనీలో జాబ్ వస్తుంది చేరిపో'' అన్నది అమృత.

''నువ్వు చెప్పింది బాగా వుందే. ఇన్నాళ్ళూ నాకు జాబ్‌లో చేరాలనే ఆలోచన రాలేదు. అడ్రసులివ్వు. రేపే రెస్యూమ్స్ పంపిస్తాను. నాకు ఈ టెన్షన్స్ నుంచి రిలీఫ్‌గా వుంటుంది'' అన్నది మమత.

★ ★ ★


''ఒరేయ్ మాధవ్! మమత జాబ్‌లో చేరిందంటరా. నువ్వెటూ దాన్ని కాపురానికి తీసుకెళ్ళవని అర్ధమైపుంటుంది. దానికి విడాకులిచ్చెయ్యి. మరొక పెళ్ళి చేసుకుందువుగాని'' ఫోన్ చేసి తమ్ముడికి చెప్పింది రాగిణి.

''నేను ఇండియా వస్తాను. అప్పుడు సెటిల్ చేస్తాను'' అని చెప్పాడు మాధవ్.

తర్వాత మాధవ్ ఇండియా వచ్చాడు. తమ్ముడు వచ్చీ రాగానే మొదలు పెట్టింది రాగిణి. మమత ఢిల్లీలో చదువుకునేటప్పుడు తిరుగుబోతై వుంటుందనీ, లేకపోతే ఆ జబ్బు ఎందుకు వుంటుందనీ, దానితో కాపురం ఏమిటనీ, వెంటనే లాయర్ని కలిసి విడాకులు ఇమ్మని పోరు పెట్టింది. పార్వతమ్మ ముభావంగా వుండిపోయింది. ఎన్నో సంబంధాలు చూసి చూసి చివరకు గోతిలో పడ్డామే అని దిగులు పడుతోంది. పెళ్లయి సంవత్సరం తిరగకుండానే విడాకులు, మళ్ళీ పెళ్ళి ఏం ఖర్మమో అనుకుంది.

చివరికి మాధవ్‌కి తప్పలేదు.

''అక్కా! మీరనుకుంటున్నట్లు ఇందులో మమత తప్పు ఎంతమాత్రం లేదు. తప్పంతా నాదే.



ఆమె అమాయకురాలు'' నిజం చెప్పాడు.

రాగిణి నోరు మూతపడింది. పార్వతమ్మకి కొంత రిలీఫ్ కలిగినట్లుగా నిట్టూర్చింది.

తను వస్తున్నట్లు ఫోన్ చేసి మమత ఇంటికి వెళ్ళాడు మాధవ్.

''సారీ మమతా! నువ్వు కోరినట్లుగా అక్కకు, అమ్మకు జరిగింది చెప్పాను. ఇక నువ్వు బయల్దేరు. జరిగింది మర్చిపో'' అన్నాడు మాధవ్.

మమత నవ్వింది.

''ఇప్పుడు నేనొక మంచి కంపెనీలో జాబ్ చేస్తున్నాను. వాళ్ళే అమెరికాకు పంపిస్తారు. అప్పుడు వస్తాను'' అన్నది.

మాధవ్ బిత్తరపోయాడు.

''నీకు కాపురం కంటే జాబ్ ముఖ్యమా?'' కోపం తెచ్చుకుంటూ అడిగాడు.

''ఆడదానికి కాపురమే ముఖ్యమనీ, మామూలు ఆడపిల్లలా కాపురమే చేసుకుందామనీ అనుకున్నాను. పెళ్ళయిన తర్వాత కొద్ది అనుభవంతోనే నా అభిప్రాయం మార్చుకున్నాను''

''మమతా! మొండిగా వాదించకు. తప్పయిపోయిందని ఒప్పుకున్నానుగా!'' అసహనంతో అన్నాడు.

''తప్పులు మళ్ళీ మళ్ళీ జరగవని గ్యారంటీ ఏమైనా వుందా? తప్పులు ముందు ముందూ జరగొచ్చు. మళ్ళీ సారీలు ఇదంతా ఎందుకు? సారీలు చెప్పడానికి అహంకారం అడ్డొస్తుంది''

''ఇంతకూ నువ్వనేది ఏమిటో నాకు అర్థం కావడం లేదు?''

''ఒకరినొకరు అర్థం చేసుకోలేకే ఎన్నో కాపురాలు కూలిపోతున్నాయి. మగవాడు ఎట్లాగో బతుకుతాడు. మళ్ళీ మళ్ళీ పెళ్ళికి సిద్ధపడతాడు. ఆడదానికి వయసు మీరుతుంది. బతకడానికి మెయింటెనెన్స్ కోసం పోరాడాలి. లేకపోతే పుట్టింటి వాళ్ళని దేబిరించాలి. అప్పుడు కావాలంటే జాబ్ దొరకదు. అందుకని తన కాళ్ళమీద నిలబడే వుండాలంటే జాబ్ చేసుకోవడం తప్పదు. మీలో మార్పు వచ్చిందో లేదో తెలుసుకోగల సమర్థత ఉంది. మళ్ళీ ఏ తప్పూ చేయరని నమ్మకం కలిగాక మీ దగ్గరికి వస్తాను''

''ఇదే నీ నిర్ణయమా?'' అడిగాడు మాధవ్.

''ఔను'' దృఢంగా చెప్పింది మమత.

మాధవ్ వెళ్ళిపోయాడు.

అమెరికా వెళ్ళిన తర్వాత ఫోన్ చేశాడు.

''నీ సెల్ఫ్ రెస్పెక్ట్ నాకు నచ్చింది మమతా! నువ్వు ఇక్కడకు వచ్చే రోజు కోసం వెయిట్ చేస్తాను'' చెప్పాడు మాధవ్.

''థాంక్స్'' అన్నది మమత.

☆